# ముఖ్యమంత్రిగారు ఈ మొర వినాలె!

ముఖ్యమంత్రి జనార్దనరెడ్డిగారు ఈ మొరవినాలి. వారం వారం గండంగా, గాజులబేరంగా, బ్రతుకు పోరాటంతో అరవైరెండేళ్ళ జీవితాన్ని దారంగా లాగిన "జమీన్‌రైతు" మొరిది! దానివలెనే బ్రతకలేక చావలేక వరుసగా లేస్తూ నలిగిపోతూ క్రమం తప్పకుండా ప్రకటిత మవుతున్న జమీన్ రైతు వంటి చిన్న తెలుగు వారపత్రికల

## సమిష్టి మొర ఇది !

మావి పెట్టుబడిదార్ల పత్రికలుకావు; వందల కోట్ల పెట్టుబడి కలిగి నడిచే పత్రికలు కూడాకావు. కేవలం పాఠకుల ఆదరాభిమానాలతో వారిమీద ఆధారపడి నడుస్తున్న పత్రికలు. పత్రిక ప్రచురణకు అవసరమైన ప్రతి వస్తువు ధర పెరిగి పోతూనే వుంది. రెండు వుదాహరణలు చూడండి: న్యూస్‌ప్రింటు టన్ను సంవత్సరం క్రితం పదమూడు వేలు కాలు వున్నది. ఈనాడు ఇరవైవేలు! రెండు పైసలు వుండిన పత్రిక పోస్టేజి ఇప్పుడు పదిహేను పైసలు! అన్ని వస్తువులు ఇదే వరుస. వీటికి అనుగుణంగా, ఆ పెరుగుదల నిష్పత్తిలో పత్రిక చందా గాని, ప్రకటనధరలు గాని పెంచే వీలులేదు; పెంచితే పత్రిక మూతబడవలసివుంటుంది. అందువల్లనే అభివృద్ధికి, ఆధునీకరణకు నోచుకోకుండా, కాలదోషంపట్టిన ప్రింటింగ్ పద్ధతి లో ఆరాటను చూపినకంటె మెరుగైల్లీ చూస్తే మొత్త ఉదేసింద" న్నట్టుగా మా మనసుకే సమాధానం లేకుండా నిస్సహాయంగా నెట్టుకరావలసి వస్తున్నది.

కోట్ల పెట్టుబడితో, కండ్లు మిరుమిట్లు గొలిపే పంచ రంగుల ప్రింటింగుతో, రాష్ట్రం నలుమూలల నుండి ప్రాంతీయ ఎడిషన్లు-- జిల్లా ప్రత్యేక అనుబంధాలతో, విక్షణం వార్త అక్షణం వ్యాఖ్యానసహితంగా సచిత్రంగా అందిస్తూ, స్థానికంగా వున్న "జమీన్‌రైతు" వంటి పత్రికల పీక పిస్కేస్తుండగా, మరో వంక ప్రభుత్వ ప్రకటనల విధానం ప్రాణం పిండుతూ

> **ప్రభుత్వ ప్రకటనల విధానం వల్ల చిన్న పత్రికలు చస్తున్నాయి!**

హరించివేస్తున్నది. గతంలో-- బహుశా ఎన్టీఆర్ రాజ్యం రాకముందు వరకు -- రాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖ దినపత్రికలు వారపత్రికలు అనే విచక్షణ లేకుండా, డిస్ప్లే ప్రకటనలు అన్ని పత్రికలకు ఇచ్చేది. దినపత్రికల వంటి వాటికి పెద్ద సైజు ప్రకటనలిస్తే, ఇతర పత్రికలు చిన్న సైజులో జారీ చేసేది. సైజు ఎంతైతేనేమి ప్రకటనలు తప్పిపోకుండా వస్తుండేవి.

అంతేకాదు - స్థానికంగా వున్న ప్రభుత్వశాఖలకు సంబంధించిన ప్రకటనలు ఎక్కడికక్కడ ఆయా శాఖాధికారులు స్థానిక పత్రికలకు ఇస్తుండేవారు. స్థానిక సంస్థలు, కోర్టు ప్రకటనలు కూడా ఎక్కడికక్కడ విడుదల చేస్తుండేవి. స్థానికాధికారులు గుడ్డిగా ఏ పత్రికకంటే ఆ పత్రికకు, కేవలం ప్రకటనలు వచ్చినప్పుడు మాత్రం వెలువడే పత్రికల, ప్రకటనలు ఇచ్చేవారుకాదు. క్రమంగా వెలువడుతూ, పాఠకుల ఆదరణ గలిగిన పత్రికలను గమనించి ఇచ్చేవారు. అటు ప్రభుత్వ ప్రకటనలు, ఇటు స్థానిక ప్రభుత్వ శాఖల ప్రకటనలు రావడం వల్ల పత్రికా నిర్వాహకులకు ఎంతో సహాయంగా వుండేది, వెసులుబాటుగా వుండేది.

అటువంటిది ప్రభుత్వ ప్రకటనల విధానం హఠాత్తుగా మారిపోయింది. ప్రకటనలన్నీ దినపత్రికలకు మాత్రం ఇవ్వాలనే నిర్ణయానికొచ్చింది. హైదరాబాదు నుండి జారీ అయ్యే రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనలే కాదు, జిల్లాలోని వివిధ శాఖలు, కోర్టులకు సంబంధించిన ప్రకటనలు కూడా దినపత్రికలకే ఇవ్వాలని, స్థానికంగా వున్న వారపత్రికలకు ఇవ్వకూడదని నిషేధం విధించింది. దీని మూలంగా లక్షలు కోట్లు గడించే పెద్దపత్రికలకు ప్రకటనల ద్వారా మరిన్ని కోట్లు దోచి పెడుతున్నది; ధనికులను మరింత ధనాఢ్యులను చేస్తున్నది; ప్రభుత్వాన్నికూడా శాసించే విధంగా వాటిని బలోపేతం చేస్తున్నది. చూస్తూ చూస్తూ వుద్దేశ్యపూర్వకంగా చిన్న పత్రికలను జీవచ్ఛవాలను చేస్తున్నది. క్రమంగా వాటి చావుకు ముహూర్తం కట్టుకుంటున్నది. బలహీనవర్గాలు బలహీనవర్గాలు అంటూ మన ప్రభుత్వాలు కలవరిస్తూ వుంటాయి; ఆ పేద ప్రజల అభ్యున్నతికి అన్ని సహాయాలు అందిస్తుంటుంది. పత్రికలలో స్థానికంగా వున్న చిన్న పత్రికలు బలహీన వర్గం క్రిందకు రావా? వాటికి చేయూత నివ్వవలసిన ధర్మం ప్రజా ప్రభుత్వాలకు లేదా?

ప్రజలతో, చిన్న పత్రికలతో సంబంధమున్న, వాటి కష్టనిష్ఠూరాలు, వాటి విలువ, ప్రయోజనం తెలిసిన ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులైతే ప్రకటనలకు సంబంధించి ఇటువంటిపక్షపాతపు అన్యాయపు నిర్ణయాన్ని చేయలేరు; ప్రజలతో సంబంధంలేని ఉన్నతాధికారులు

కొరవ 15 పేజిలో

# పెంచలకోనలో ఎర్ర చందనం దొంగలముఠా?

నెల్లూరు జిల్లాలో ఎర్రచందనం చెట్లను అక్రమంగా నరికి, దుంగలను దొంగతనంగా తమిళనాడుకు రవాణా చేస్తున్న సంఘటనలు ఎక్కువై పోతున్నాయి. ఈ అటవీ సంపద చౌర్యం వ్యవస్థీకృతం కావడానికి కారణమేమిటా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

ఈ నెం 18 వతేది డక్కిలి మండలం, తిర్థంపాడు గ్రామం అటవీ ప్రాంతంలో తమిళనాడుకు దొంగతనంగా రవాణా చేసేందుకు ఉద్దేశింపబడిన ఏడులక్షల రూపాయల విలువ చేసే 203 ఎర్రచందనం దుంగలను వెంకటగిరి శాఖాధికారి శ్రీమదన్ మోహన్, ముక్కంటి బాబు తదితర సిబ్బంది సోదాచేసి పట్టుకున్నారు. ఈ ఎర్రచందనం చాలా మేలైనదనీ, లోగడ ఇలాటి పట్టివేత జరగలేదనీ పారెస్టు అధికారి తెలియచేశారు.

వెంకటగిరి డక్కిలి మండలం లోని అటవీప్రాంతంలో ప్రతినిత్యం ఎర్రచందనం దొంగరవాణా జరుగుతున్నట్టుగా తెలుస్తున్నది. దీనిని అరికట్టడానికి ప్రత్యేక సోదావిభాగం వేస్తేకానీ ఫలితం లేదని, అలా జరగని పక్షంలో వెంకటగిరి ప్రాంతం అడవులు త్వరలోనే సర్వనాశనమై పోతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ఇదిలా ఉండగా రాపూరు మండలంలో పెనుశిలకోనను కేంద్రంగా చేసికొని మరొక స్మగ్లింగ్ ముఠా ఎర్రచందనం దుంగల్ని విచ్చలవిడిగా రవాణా చేస్తున్నట్టు సమాచారం తెలుస్తోంది. ఈ స్మగ్లింగ్ ముఠా పెనుశిల అడవులనుండి, కడప అడవులనుండి ఎర్రచందనాన్ని సేకరించి విరామంగా, నిరంతరాయంగా దొంగ రవాణా చేస్తున్నారు. ఈ దొంగల ముఠాకు పెనుశిలకోన సమీప గ్రామమైన గోనుపల్లికి చెందిన కొందరు దళారుల సహకారం ఉన్నట్లు లోగుట్టు. అటవీశాఖ సిబ్బందికి యీ ఎర్రచందనం స్మగ్లింగ్ ముఠాకీ సంబంధం ఉన్నట్లు గోనుపల్లె సర్పంచ్ బొడ్డ వెంకటరెడ్డి ఆరోపిస్తున్నారు.

## జిల్లా వార్తలు

### వెంకటగిరి అన్నదానం

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 47 వ జన్మ దిన సందర్భంగా ఈ నెల 20 వ తేదీ వెంకటగిరిలో స్థానిక యూత్ కాంగ్రెసు ఆధ్వర్యంలో అన్నదానం జరుపబడింది.

### ముఖ్యమంత్రి వైద్యసహాయం

ఓజిలి మండలం, బొల్ల కనుపూరు గ్రామానికి చెందిన శ్రీమతి వరిదరెడ్డి సుందరమ్మ కుమారుడు గోపాలరెడ్డి వైద్యసహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచిప్రభుత్వం నలభైవేల రూపాయలు మంజూరు చేసింది.

కొరవ 15 పేజిలో


*Best Wishes to*

**ZAMINRYOT**




ARCHANA ADVERTISING
16/24, M.V. AGRAHARAM,
TRUNK ROAD – NELLORE
Phone : 25156

COMMERCIAL ARTIST
16/245, RAYAJI STREET,
TRUNK ROAD, NELLORE

# అరవయ్యేళ్ళ వయస్సు ఘనతకాదు – నిశిత వ్యాఖ్యలే 'జమీన్‌రైతు' విశిష్టత

జాతీయవాది, దేశభక్తుడు అయిన నెల్లూరు వెంకట్రామానాయుడు గారు స్థాపించిన జమీన్‌రైతు వజ్రోత్సవం జరుపుకోవడం ముదావహం. తెలుగు లోని రాజకీయ వారపత్రికలలో "జమీన్‌రైతు"ది ఒక విశిష్టస్థానం అరవై ఏళ్ళుగా అవిచ్ఛిన్నంగా వెలువడటం ఒక్కటే దాని ఘనతకాదు విలువలు, ప్రమాణాల విషయంలో కూడా దానిది ఉన్నత స్థానం. నిష్పాక్షిక పరిశీలనకు, నిశిత వ్యాఖ్యలకు అది పెట్టింది పేరు. "జమీన్‌రైతు" కలకాలం కళకళలాడుతూ తనకు తాను నిర్దేశించుకున్న మార్గంలో నిరాఘాటంగా పయనిస్తూ తెలుగు వారికి ఇతోధికంగా సేవ చేయాలని కోరుతున్నాను.

-నండూరి రామమోహనరావు
ఎడిటర్, ఆంధ్రజ్యోతి
విజయవాడ.

## గజ్జెల మల్లారెడ్డి అభినందన!

భారతదేశం మొత్తం మీదనే, ప్రాంతీయ పత్రికలకు 'జమీన్‌రైతు' తలకట్టులాంటిదంటే అందులో ఆవగింజంతయినా అతిశయోక్తి లేదు. నెల్లూరు మడికారపు యింపు సొంపులతో అరవై సంవత్సరాలుగా వర్ధిల్లుతున్న మీ పత్రిక సొంత గొంతుకతో ఒక విశిష్టతను ఆర్జించుకుంది. రాజకీయ అభిప్రాయాలకు అతీతంగా 'జమీన్‌రైతు' అన్ని వర్గాల్లోకి విస్తరించింది. లోకబాహ్య వాణిజ్య పత్రికలు సామాజిక, రాజకీయ వాతావరణాన్ని అవాంఛనీయంగా మారుస్తున్న ఈ సమయంలో స్థానిక, ప్రాంతీయ పత్రికల అవసరం ఎంతైనా వుంది. జమీన్‌రైతు వజ్రోత్సవం సందర్భంలో ఒక పత్రికా రచయితగా, సంపాదకుడుగా నా అభినందనలు అర్పిస్తున్నాను.

గజ్జెల మల్లారెడ్డి
హైదరాబాద్

## ఉత్తమ వ్యాఖ్యలకు వేదిక

జమీన్‌రైతు వార పత్రిక వజ్రోత్సవం జరుపు కుంటున్నందుకు సంతోషం. తెలుగులో పత్రికా నిర్వహణ అధిక వ్యయ ప్రయాసలతో కూడుకున్నదైనప్పటికీ అంకిత భావంతో, సేవా నిరతితో ఆరు దశాబ్దాలపాటు పత్రికా ప్రచురణను నిర్విఘ్నంగా సాగించడం అసామాన్యం. జిల్లా పత్రికగా ప్రభవించిన 'జమీన్‌రైతు' ఎల్లలు దాటుకుంటూ, ప్రస్థానం సాగించి యదార్థ వార్తలకు, ఉత్తమ వ్యాఖ్యలకు వేదికగా ఎదిగి తెలుగు పాఠకులందరి అభిమానం పొందడం నాకు తెలుసు.

డాక్టర్ సి.నారాయణరెడ్డి
ఉపాధ్యక్షులు
తెలుగు విశ్వవిద్యాలయం
హైదరాబాదు

## ఉజ్వల భవిష్యత్తు

జమీన్‌రైతు రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకట్రామన్ గారి సమక్షంలో వజ్రోత్సవం జరుపు కుంటున్నందుకు చాలా సంతోషం. నెల్లూరు వెంకట్రామానాయుడు 62 సంవత్సరాల క్రితం జమీందారీ రైతాంగ

**వజ్రోత్సవ సందేశాలు**

శ్రేయస్సు కోసం స్థాపించిన ఈ పత్రిక మరింత ఉజ్వల భవిష్యత్తు వైపు పురోగమించాలని కోరుతున్నాను.

కె. జగదీశ్‌ప్రసాద్
విజయవాడ

## పునరంకితం కావాలి!

ఏ ఉత్తమ విలువల కోసం, ఆశయ సాధనకోసం 60 సంవత్సరాలనాడు జమీన్‌రైతు స్థాపించబడిందో ఆ ఆశయ సాధనకు చారిత్రాత్మకమైన ఈ వజ్రోత్సవాల సందర్భంగా మీరు పునరంకితం కాగలరని విశ్వసిస్తున్నాను.

రామోజీరావు, చీఫ్ఎడిటర్
"ఈనాడు" హైదరాబాద్

## త్రిపుర గవర్నర్ సందేశం

స్వాతంత్ర్య సంగ్రామంలో స్వర్గీయ రామానాయుడు ఆధ్వర్యంలో జమీన్‌రైతు అద్వితీయమైన పాత్రను నిర్వహించింది. జమీన్‌రైతు వజ్రోత్సవాల సందర్భంలో నా వ్యక్తిగత శుభాకాంక్షలు

కె.వి. రఘునాథరెడ్డి
గవర్నర్ త్రిపుర.

## రైతు బ్రతుకుకు విలువ తెచ్చింది

దేశంలో, సామాజిక నిబద్ధ, సంఘసంస్కరణం పట్ల అభిలాష కల్గిన కొద్ది పత్రికలలో జమీన్‌రైతు ఒకటి. తన అరవై సంవత్సరాల చరిత్రలో ప్రజలలో చైతన్యం తేవడానికి, జమీన్‌రైతు ప్రశంసనీయమైన సేవ చేసింది. పొలంలో శ్రమించే రైతు బ్రతుకుకు విలువ, గౌరవం సాధించడానికి అదొక ఉద్యమమే నడిపింది. అణగారిన ప్రజలకు జమీన్‌రైతు ఇచ్చిన మద్దతు మరువరానిది. తెలుగు ప్రజలకు, దేశానికి కూడా గర్వ కారణమైన ఈ గొప్ప పత్రికకు నా శుభాకాంక్షలు

వేమూరి బలరాం
ఎడిటర్, స్వాతి విజయవాడ

## శతవత్సరోత్సవం జరుపుకోవాలి!

జమీన్‌రైతు స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో వహించిన కీలకమైన పాత్ర రాష్ట్ర మంతటికీ తెలుసు. తదనంతరం కూడా ప్రజలకు, మరీ ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు అద్భుతమైన సేవ చేస్తున్నది. శత సంవత్సరం జరుపు కోబోయేవరకు జమీన్‌రైతు ఇదే నిరతమైన ఉన్నత ప్రమాణాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను

పి.ఓబులరెడ్డి
మద్రాసు

## గర్వపడాలి!

జమీన్‌రైతు వజ్రోత్సవాలు జరుగబోవడం చిన్న పత్రికలకు గర్వకారణం. మా 'పొద్దు' తెలుగు దిన పత్రికకు జమీన్‌రైతు ప్రేరణ –

స్వాతంత్ర్య పోరాటంలోను జమీందార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం లోను


**SMT & SRI. GORANTLA RAMALINGAIAH**

(FOUNDERS - BLISS GROUP)

"Gorantla Nilayam", 5 Sir Thyagaraya Road, T.Nagar, Madras - 600 017

*cordially invite you to attend the*

**' SILVER JUBILEE CELEBRATIONS"**

of Bliss Group of Companies

SHRI. M.V. ARUNACHALAM

(M.D. Tube Investments of India Ltd)

Has Consented to be the Chief Guest

BLISS GROUP

SHRI. A.M.PRABHU

**(D.G.M. Canara Bank)**

*will preside over the function*

SHRI. K.S. RAO

(G.M. Materials M.R.F.)

*Will be the Guest of Honour*

*On Sunday the 25th* **AUGUST 1991**, *at 10.30 a.m.*

*at Hotel New Woodlands 72 - 75 Dr. Radhakrishnan Salai, Madras - 4*

SREE PRAKASH FINANCE CORPORATION
SUDHAKAR FINANCIERS
STANDARD PAPER INDUSTRIES CORPORATION
THE INDUSTRIAL TRADING CORPORATION Madras _ Nellore (A.P)
POLYCOAT PACKAGING INDUSTRIES
JUMBO BAG LTD.

LAVANYA ENTERPRISES Madras - Bangalore
BALAJI TRADING ENTERPRISES
STANDARD PACKAGINGS Madras - Nellore (A.P)
BALAJI TRADING ENTERPRISES (P) LTD
GORANTLA FARM Madras - Nellore (A.P)
SUDHAKAR INDUSTRIES Madras - Nellore (A.P)

నెల్లూరు జిల్లా నాడి

# జమీన్‌రైతు

## 60 ఏండ్ల పయనం

నెల్లూరు వారందరికి హర్షదాయకం

వజ్రోత్సవ సందర్భంలో మా

## శుభాకాంక్షలు

మేనేజింగ్ ట్రస్టీ మరియు పాలకవర్గం

## శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్సు కాలేజి

మూలపేట - నెల్లూరు

# SWEET WISHES TO 'SWEET' DOCTOR

**Dr. I. Anilkumar Reddy**
M.B.B.S., D.Diab ( Yugoslavia)

Who Acquired Appreciable efficiency in Diabetology in W.H.O. Hospital in Yugoslavia

Has Just Opened his Sugar cure and care centre , called

## diabetes clinic

## diacare lab

Brindavanam , Nellore -1.

He Also Brought and Installed

Best Equipment Available anywhere.

We wish him grand Success.

**K. CHANDRA SEKHAR REDDY (KVR)**
**NELLORE**

*This is a sweet news to Sugar Patients also!*

# HEARTY WELCOME
## TO
## SRI R. VENKATRAMAN
## PRESIDENT OF INDIA



***

**MAGUNTA SUBBA RAMAREDDY MP**

శుభాకాంక్షలు

నెల్లూరుకు గుర్తింపు తెచ్చిన

# జమీన్‌రైతు

వజ్రోత్సవం చేసుకుంటున్నందుకు సంతోషిస్తూ

## శ్రీ వేణుగోపాలస్వామివారు

చల్లగా కాపాడాలని ప్రార్థిస్తూ
శుభాకాంక్షలు అందజేస్తున్నాము

మేనేజింగ్‌ట్రస్టీలు

మజ్జిగ చంద్రమౌళిరెడ్డి – ఛైర్మన్

ఆనంవివేకానందరెడ్డి – ఆనంచంద్రశేఖర రెడ్డి
మన్నెం లక్ష్మీనాథ్‌రెడ్డి – తుమ్మల సుబ్బారెడ్డి – మెంబర్లు

# శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం

మూలపేట – నెల్లూరు 524 003

జమీన్‌రైతుకు

వ జ్రో త్స వ శు భా కాం క్ష లు

For Latest Suitings & Shirtings

**Raymond's , Digjam. OCM , Vimal , Gwalior, Orkay** and Other reputed mills

For Gents Ready Mades

***Park Avenue, Van huesen, Sero, Dunhil, Cambridge , Proline, Duke, Buffallo, Flying Machine,*** Other reputed brands

**VIMAL JUNCTION**

**VIMAL SILK HOUSE**

VIMAL CREATIONS

**Kapu Street**
**NELLORE**

**Ph : 25420**





నెల్లూరుకు భారత రాష్ట్రపతి

గా॥ శ్రీ. ఆర్. వెంకట్రామన్ గారిని

రప్పించి, అరుదైన ఈఅవకాశాన్ని కలుగజేసిన

జమీన్‌రైతు

వజ్రోత్సవం సందర్భంలో మా హృదయపూర్వక

శుభాకాంక్షలు

బి.గంగాధరరెడ్డి మునిసిపల్ కౌన్సిలర్

మేనేజింగ్ పార్ట్నర్

శ్రీ వెంకట రమణా ఎంటర్ ప్రైజెస్ ఫోన్ : 27654

పొగతోట – నెల్లూరు

# జమీన్‌రైతు వజ్రోత్సవ వేడుక

1991 ఆగస్ట్ 29 తేది గురువారం సాయంత్రం 4.00 గంటలకు
మద్రాసు బస్టాండు కూడలిలో జరుగుతుంది.

భారత రాష్ట్రపతి

## గౌరవనీయులు శ్రీ ఆర్. వెంకట్రామన్

శుభాశీస్సులందజేస్తారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

### శ్రీ ఎన్.జనార్దనరెడ్డి

అధ్యక్షత వహిస్తారు

ఆంధ్రప్రదేశ్ గవర్నర్

### గౌరవనీయులు శ్రీ కృష్ణకాంత్

ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తారు

జమీన్‌రైతు ఆత్మబంధువులు

### ప్రొఫెసర్ ఎస్.జి.రంగా

### డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

శుభాశీస్సులంద జేస్తారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు

### శ్రీనండూరి రామమోహనరావు

రాష్ట్రపతిచేతుల మీదుగా
రామానాయుడు అవార్డు స్వీకరిస్తారు

జమీన్‌రైతు మేనేజింగ్ ఎడిటర్

### నెల్లూరు శ్రీరామమూర్తి

రాష్ట్రపతికి జ్ఞాపిక బహుకరిస్తారు.

అందరూ రండి -
అభిమాన పూర్వక ఆశీస్సులందజేయండి!

**ఇది జమీన్‌రైతు అభిమానులందరి పండుగ**
**పత్రికా ప్రపంచం చరిత్రలో వేడుక**
**ప్రతి నెల్లూరీయుడూ తప్పక పాల్గొనాల్సిన సంబరం**

సిబ్బంది - యాజమాన్యం

***** జమీన్‌రైతు

తెలుగు వారపత్రిక నెల్లూరు

Edited, Printed, and Published by N.D. !endra Prasad at Zamain Ryot Press, Nellore. OFFSET Printing at Nayagara Books (P) Ltd, Nellore.

# హీరోలచేతిలో కీలు బొమ్మలౌతున్న నిర్మాతలు

చలనచిత్ర నిర్మాణమనేది ఉమ్మడి కృషి. ప్రతివారూ అది తన సొంత సినిమా అని భావించి కృషి చేయాలి. ఇది వరకు కథ ముందుగా తయారుచేసి, ఆ తర్వాత హీరో, మిగతా పాత్రధారుల ఎంపిక గురించి ఆలోచించేవారు. ఇప్పుడు హీరో ఎవరో అనుకొని, అతనికి తగ్గ కథ గురించి ఆలోచించే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. ఎంతో రిస్కు చేసి, చిత్ర నిర్మాణానికి ఉపక్రమించే నిర్మాత వేరు హీరో అడుగులకు మడుగులొత్తవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ కథ బాగాలేదంటే, వేరే కథ కోసం ప్రయత్నించాలి. "హీరోయిన్‌గా ఫలానా తారను బుక్ చేయండి, ఫలానా కెమెరామెన్‌ను బుక్ చేయండి" నుంచి "ఫలానా నెలలో మీరు పిక్చర్‌ను రిలీజ్ చేయాలి," వరకు వచ్చింది. కొన్ని లక్షలు పెట్టి సినిమా తీసే నిర్మాత కీలుబొమ్మ అయిపోయాడు. నిర్మాతకు తలనొప్పి పెరిగింది. నిర్మాణ వ్యయం అధికమైంది. ఇటీవల ఒకరిద్దరు హీరోలు కెమెరాను ఏ కోణంలో ఉంచి ఏ షాట్‌ను ఎలా తీయాలో కూడా దర్శకులకు చెబుతున్నారట. "హీరో పరిచయ మూవింగా మాకీ దురద వచ్చింది." అని వాపోయాడు ఓ దర్శకుడీటీవలే. "ఆ పిక్చర్‌లో మీకెన్ని డ్యూయెట్లు వుంటే బాగుంటుంది. ఒక్కో డ్యూయెట్‌లో ఇన్ని రకాల డ్రెస్‌లు వుంటే బావుంటుంది. ఇన్ని ఫైట్లు వుండాలి," అని అభిమాన సంఘాలవారు హీరోకు సలహాలు రాస్తుంటారు. అదృష్టవశాత్తు చిత్రం విజయవంతమైతే ఆ క్రెడిట్ హీరోదని, అపజయం పొందితే బాధ్యత మిగతా వారిదని కొందరు అనుకోవడం మామూలై పోయింది. మరి "కర్తవ్యం" లాంటి సూపర్‌హిట్ చిత్రంలో కథానాయకుడు నామ మాత్రంగానే వున్నాడు. కాని, అందులో అసలు హీరో కథే. అంటేక, తెర మీద కథ నడిపించేవాడే హీరో గాని, తెర వెనుక నడిపించేవాడు కాదు హీరో. తనకున్న అనుభవం కొద్దీ హీరో ఏమైనా సలహాలు ఇవ్వవచ్చు గానీ, శాసించకూడదు.

## స్క్రీనింగ్ కమిటీకి వ్యతిరేకత

చలన చిత్ర నిర్మాతలకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ, ప్రోత్సాహాల రూపంలో కోటకొలది రూపాయలను ఖర్చు చేస్తున్నప్పుడు అవి సరైన పద్ధతిలో వినియోగమవుతున్నాయో లేదో

**మద్రాసు సినిమా వార్తలు**

నిర్ధారించడానికి ఒక కమిటీని నియమించడం అవసరమే. రాష్ట్రేతర ప్రాంతాలలో 20 శాతం షూటింగ్ చేసుకోవడానికి ఇచ్చిన సడలింపు ఆచరణలో దుర్వినియోగం అయ్యే ప్రమాదం లేకపోలేదు. ఇది దరిమిలా రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి లక్ష్యాన్ని దెబ్బతీయ వచ్చు; కాని, ఇది నిర్మాత ఆత్మగౌరవానికి భంగకరంగా, సబ్సిడీ క్లియరెన్స్ సంక్లిష్టం చేసేదిగా ఉందని ఇటీవల మద్రాసులో కొందరు నిర్మాతలు సమావేశమై ఆంధ్రప్రదేశ్ చిత్ర వాణిజ్య మండలిని తమ స్వార్థం కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ఏ నిర్మాత అయినా గుమ్మడికాయ దొంగా అంటే, భుజాలు తడుముకున్నట్టు ఇలా అసమ్మతిని వ్యక్తం చేయడం ఎందుకో ఓ పట్టాన బోధపడడం లేదు. అసలు ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి సలహా మేరకే కదా ఎం.ఎస్. రెడ్డి, ఛైర్మన్ ఉన్న ఎఫ్.డి.సి. ఈ స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది.

## మారుతీ స్టూడియో

గొల్లపూడి మారుతీరావు చాలా బాగురత గల వ్యక్తి. ఆంధ్రప్రభ సంపాదకీయం నుంచి ఆలిండియా రేడియోకు పద్మార్క సినీ రచయిత అయి, ఆ తర్వాత సినీ నటుడయ్యారు. దీని భవిష్యత్తు ఎలా వుంటుందోనని మద్రాసులో తన పుత్రుల ఆధ్వర్యంలో మారుతీ ట్రావెల్స్ నెలకొల్పారు. ఇటీవల విశాఖపట్టణంలో సినిమా స్టూడియో నిర్మాణం కోసం వైజాగ్ కలెక్టరుకి దరఖాస్తు పంపుకున్నారు. ఈ రోజుల్లో సినిమా పరిశ్రమను చాలా మంది నమ్మలేకుండా ముందు జాగ్రత్త పడుతున్నారు.

హాస్యనటుడు నాగేష్ మద్రాసు పాండీ బజార్ లోని తన నాగేష్‌ను పడగొట్టించి, ఆ స్థానములో షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించడానికి నిశ్చయించాడు.

మన రాష్ట్రంలోనూ కొన్ని థియేటర్లకు త్వరలోనే ఈ గతి పట్టనుంది.

## హిందీ చిత్రంలో బాలు

అన్నం చిత్రాన్ని దర్శకుడు వి.బి.ఎల్.వి. ప్రసాద్ హిందీలో పునర్ నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం, శోభన హిందీచిత్రంలోనూ నటిస్తారు. ఈ చిత్రాన్ని తమిళంలో స్వయంగా డబ్ చేస్తున్నారు.

# 'ఆశయం' ప్రారంభానికి మేనకాగాంధీకి ఆహ్వానం

కర్తవ్యం అనంతరం విజయశాంతి నాయికగా బుచ్చిరెడ్డిపాలెం వాస్తవ్యుడు ఎ.ఎం. రత్నం నిర్మించే ఆశయం చిత్రం తొలి షెడ్యూలు ఆగస్టు 29 నుండి సెప్టెంబరు 10 వరకు జరుగుతుంది. ప్రారంభోత్సవానికి మేనకా గాంధీని ఆహ్వానించడానికి ఎ.ఎం. రత్నం ఢిల్లీకి వెళ్లారు. పరుచూరి బ్రదర్స్ రచన చేసిన ఈ చిత్రానికి ఎ. మోహనగాంధీ దర్శకుడు.

## లారీ డ్రైవర్

పోలీసులకు తగిన జీతభత్యాలు, తగిన అధికారాలు లేనందు వల్లే పోలీసు వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనీ, ఇవి సరిగా వుంటే, స్కాట్‌లాండ్ యార్డ్ వారిలా అందరూ సిన్సియర్‌గా, స్ట్రిక్ట్‌గా వ్యవహరిస్తారని తెలియజేస్తుంది అన్నారు టి.వి.రమణారెడ్డి ఆయన దర్శకత్వం వహించే శివా ఫిలింస్ పై చిత్రం. ఈ చిత్రంలో హరీష్, పరుచూరి గోపాలకృష్ణ, విద్యాసాగర్, బ్రహ్మానందం, ప్రభృతులు నటవర్గం. స్క్రీన్‌ప్లే సంభాషణలు: పరుచూరి బ్రదర్స్ సంగీతం రాజ్ కోటి.

## శారద ఫాక్టరీలో మహిళలకు ప్రాధాన్యత

శారద నెలకొల్పిన పంచదార లేకుండా తయారయ్యే చాక్లెట్ల ఫ్యాక్టరీలో 50 శాతం ఉద్యోగాలు మహిళలకే ఇవ్వబడతాయట.

ఉత్పత్తి అయ్యే చాక్లెట్లలో 60 శాతం మలేషియా వగైరా దేశాలకు ఎగుమతి అవుతాయి. 30 శాతం చాక్లెట్లను బ్రిటానియా కంపెనీ కొనుగోలు చేసి, మార్కెటింగ్ చేస్తుందని శారద ఇటీవల తెలిపారు.

## నెల్లూరీయుల టి.వి. సీరియల్

ఎ. వరంధామరెడ్డి, కె. జగదీశ్వరి నిర్మించే జగదీశ్వరి వీడియో ప్రొడక్షన్స్ శ్రీ వెంకటేశ్వర దర్శనం టి.వి. సీరియల్‌ని పి.ఎస్. రావ్ దర్శకత్వంలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. స్క్రిప్టును దూరదర్శన్ అధికారులకు పంపడం జరిగింది. ఆమోదం పొందిన వెంటనే చిత్రీకరణ మొదలవుతుంది. 13 వారాలు పాటు ప్రసారం జరిగే ఈ సీరియల్‌లో ప్రధాన పాత్రకు ఒక స్వరరూపిణిని పరిచయం చేస్తారట. మిగతా పాత్రలను ప్రముఖ సినిమా నటీనటులు ధరిస్తారు. మాటలు: సుదర్శన్ భట్టాచార్య, సంగీతం: ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం.

### నృత్యశిక్షణ

శ్రీకస్తూరిదేవి విద్యాలయ కమిటీ నృత్యశిక్షణ బోధన 6.9.91 తేదీ ప్రారంభించుచున్నాము. మంగళవారం, గురువారం, శనివారం, సాయంకాలము 5 గం. నుండి 6 గం. వరకు శిక్షణ ఇవ్వబడును. స్త్రీలను, బాలికలను మాత్రమే చేరదల్చుకున్నవారు శ్రీ కస్తూరిదేవి విద్యాలయ కమిటీ ఆఫీసు నందు సంప్రదించి పేరు నమోదు చేయించుకొని వివరములు తెలుసుకోవలసినది.

కరస్పాండెంట


Best wishes to
ZAMINRYOT
On it's Diamond Jubilee

ZAMINRYOT DIAMOND JUBILEE 1930 1990

K. NALINI HEBBAR & K. RAJGIRI HEBBAR

Oceanaara
PRAWN & FISH FEEDS

15/981 Venkatrampuram NELLORE - 524 001 A. P.
Factory : Bangaru Palem, Zuvvaladinne Village
Bogolu Mandal, NELLORE Dt., Ph : 27026



Best Wishes
ON
ZAMINRYOT
DIAMOND JUBILEE
1930 1990

D. Krishna Reddy

naagarika
Property Promoters
KASTURIDEVI NAGAR, NELLORE
Phone : 26867

